గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N. 45 | హైదరాబాదు-దక్కన్. | REGISTERED No M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర శ్రావణ శు॥ ౧౨ బుధవారము. (౧౦ ఆగస్టు ౧౯౨౭) { సంచిక ౬౦

ప్రకృతి శాస్త్రముల యుత్పత్తి

(కటంగూరి నారసింహారెడ్డిగారు)

ఈ ప్రపంచ సృష్టికి కారణభూతుడు పరమేశ్వరుడొక్కడేనా, లేక మరొకటి యేదయిన మూల పదార్థమునుండి, దానినుండి యీ నానావిధ సముదాయ మంతయు పుట్టినదా, అను సంశయమును స్థిరపరచుటకై యిప్పటి శాస్త్రజ్ఞులే కాక, మన పూర్వులుకూడ తమ జీవితములను ధారపోసి యున్నారు. ఇట్టి సృష్టికి మూల కారణమగు ఆది పదార్థమును కనుగొనుటకు పలువురు ప్రయత్నము చేసి యున్నారు. మరియు పరుసవేది యనునొక విద్య యున్నదనియు, ఆ విద్య మన పూర్వులకు వచ్చుచుండె ననియు, ఆ విద్య వచ్చినవారు యితర లోహములనుండి బంగారము చేయ గలుగుదురనియు కొందరు తలంచి, అట్టి శాస్త్రమేదో కనుగొన వలయునని ప్రయత్నము చేసిరి. ఇట్టి ప్రయత్నముల వలననే ప్రకృతి శాస్త్రము లిప్పుడున్న స్థితిలోనికి వచ్చినవి.

మన పూర్వులు రసాయన శాస్త్రము నెరింగి యుండిరని చెప్పుటకు ప్రబల నిదర్శనములున్నవి. ఇతర భౌతిక శాస్త్రములందు కూడ వీరికి ప్రావీణ్యత నుండెనని చెప్పవచ్చును. లేకున్న మహాభారత రామాయణాది గ్రంథములయందు చెప్పఁబడియున్న యంత్రములు, ఆయుధములు కవి కల్పితములేనా? అప్పటి కాలమున భౌతిక శాస్త్రము లెక్కువ యుపయోగకరములుగా నాకపోవుట చేతనో మరే కారణముననో మన వారి శాస్త్రములకు తగిన శ్రద్ధ లేకుండ పోవుచున్నది. మన పూర్వులు ఆధ్యాత్మిక శాస్త్రముల కెక్కువ శ్రద్ధ జూపిరి. ఆ కారణమున మన దేశము పరదేశీయ శాస్త్రములు గానబడకుండ చేసెను. మన పూర్వులు భౌతిక శాస్త్రములను నెరింగి యుండిరను మాట, మనలోనే కొందరు నమ్మలేకయున్నారు. ఇప్పటి మన జీవితము చూచిన పాశ్చాత్యులకే [illegible] [illegible]

భౌతిక శాస్త్రములను నేర్చుకొనుటకు గాను గొప్పగొప్ప ప్రయోగశాలలు (Laboratories) అవసరమనియు, వస్తు సముదాయము చాల కావలసి యుండుననియు, కొందరు తలచు చున్నారు. ప్రయోగములకు (Experiments) చాల ధనము వెచ్చించవలసి యుండునని వీరను కొనుచున్నారు. భాగ్యవంతులు మాత్రమే శాస్త్రము నేర్చుకొనుటకు వీలున్నదని వీరి యభిప్రాయము. ఈ మాటయందు కొంత సత్యము లేకపోలేదు. కాని పూర్తిగా మాత్రము నిజముగాదు. పాశ్చాత్య శాస్త్రజ్ఞుల జీవితములే యభిప్రాయమునకు బలమైన మున్నవి. శాస్త్ర సత్కృతమునకు కారకులగు శాస్త్రజ్ఞులందరు, గొప్పగొప్ప ప్రయోగశాలలలో పనిచేసి శాస్త్రములను నేర్చుకొని యుండలేదు. వీరందరు భాగ్యవంతులుగాను లేరు. వీరిలో చాలమంది పూటకూటికిలేని దరిద్రులు కూడ నుండిరి. ఉదర పోషణార్థము నేదయిన యుద్యోగమును చేయుచు, తీరిక సమయమునందు శాస్త్రములను నేర్చుకొని, క్రొత్త సంగతులను గనిపెట్టినవారు వీరిలో చాల మంది యున్నారు.

మాటలాడు యంత్రము నొకదానిని కనిపెట్టినది ఒక వకీలుగారి క్లర్కు (Clerk). ఫోనోగ్రాఫు (Phonograph) ను కనిపెట్టెను. టైపురైటరు (Typewriter) ను కనిపెట్టినవాడు వ్యవసాయము చేసికొని బ్రతుకు సామాన్యుడు. ఛాయాపటములను దీయు యంత్రమునొక బ్యాంకు క్లర్కు తన తీరిక సమయమునందు కనిపెట్టెను. పట్టణములలో నుండువారు ప్రతిదినము పోయి దర్శించి యానందించు 'సినిమా' నెవ్వరు కనిపెట్టిరో తెలియునా? టైపిస్టు (Typist) యుద్యోగము చేయుచున్న యొక యువతి కనిపెట్టెను. కుట్టు యంత్రమునొక [illegible] కనిపెట్టెను. భాగ్యవంతులు సాయంకాలము, షికారుపోవునప్పు డెక్కిపోవు 'Rolls Royce' మోటారుబండి నొక గరీబ శాస్త్రజ్ఞుడు కనిపెట్టెను.

పాశ్చాత్యులు, ప్రతివానికిని వాడు సామాన్యమైన వస్తువులను కనిపెట్టి కోట్లకొలది ధనము సాధించు చున్నారు. వ్రాయుటకు పెన్సిలు, వ్రాసిన గీతను తుడుచుటకు రబ్బరు, మొదటినుండియు యున్నవిగదా. ఈ రెండును కలసి యుండునట్లు, పెన్సిలు తుదకే రబ్బరు నంటించిన బాగుండునని యొకడు కనిపెట్టి ౩౦౦,౦౦౦ రూపాయలను సంపాదించెను. 'ఏలిసు హౌవు' అను వాడు కుట్టు యంత్రము నందు సూదికి మొదదగ్గరనే కన్నుండిన బాగుండునని కనిపెట్టి యీ యంత్రమును తయారు చేయువారి దగ్గరనుండి నాలుగుకోట్ల రూపాయలను పొందెను.

మరొకడు స్త్రీలు వెండ్రుకలలో నుంచుకొను (Hair pins) చక్కగా నుండిన రాలి పోవునని వంకర వంకరగా నుండిన బాగుండునను సంగతి కనిపెట్టి కొన్నిలక్షల రూపాయలను సంపాదించెను. ఇంకొకడు, [illegible] పిల్లలను చంకలలో పెట్టుకొని తిరుగకుండా వారికొరకొక చిన్నబండి కనిపెట్టెను. ఇటువంటి వెన్నియో చెప్పవచ్చును.

మీరు ప్రతిదినము స్నానము చేయునప్పుడు వాడు చున్న Turkish bath towels మొదట నెట్లు కనిపెట్టబడినవో యెరుగుదురా? ఒకనాడు తువ్వాలు నేయు యంత్రములో నేదియో చెడిపోయెను. అట్టి తువ్వాలు [illegible] గరుకులు గరుకులుగా రాసాగెను. ఆ యంత్రశాల యజమాని యచ్చటికి వచ్చి, చెడిపోయిన గుడ్డను తీసి పారవేసెను. ఆ యంత్రమును మరల బాగుచేసెను. బాగు చేయునప్పుడు తన చేతికంటిన మైలను తీసివేసిన గుడ్డను చూచెను. ఈ విధముగా నా గుడ్డ యుపయోగము కనుగొనబడెను.

పాశ్చాత్య దేశీయులు, సులభముగా కోట్ల ధనము సంపాదించుచుండ మనవారుద్యోగముల కొరకు యితరుల ముఖము చూచుచు తిరుగుటలోనే, తమ జీవితముల వంతయు గడిపి నిరుద్యోగులై [illegible]

సర్పక్షేత్రము

ప్రపంచమందంతటను జూడకొనిలున, సాధువు లనువగు ఎద్దు, గొఱ్ఱె, మున్నగు జంతువుల జనులు సాకుచుండిన నందు విశేషమేమియు గానరాదు. కాని మానవునికి శత్రువులైన వారి విషముచే చంపు పాములను చిత్రమైన సాకుచున్నారనిన నది విశేషాంశమే. నేడు దక్షిణ అమెరికాఖండమందలి బ్రేజిలు దేశమందు లక్షలకొలది పాములను సాకుచున్నారు. బ్రేజిలు లోని "సావోపాలో" అను పట్టణము సమీపమున 200 ఎకరముల భూమియందు అనేక చిన్నచిన్న దొడ్లు ఏర్పాటు చేసి యందు పాములకై దొమ్మరి గుడిసెల వలె చిన్నచిన్న యిండ్లు కట్టియున్నారు. అచ్చట భయంకరమైన సర్పములు పొరాడుచుండును.

ఈ పాములను మన పాముల వాండ్లవలె నూతుల రసాడించి జీవనము చేయుటకై సాకరు. వారి యుద్దేశము చాల ఘనమైనది. ప్రపంచమందంతటను విశేషముగా నుష్ణప్రదేశములగు మన హిందూస్థానము వంటి దేశములందు ఏటేట వేలకొలది జనులు పాముల కాటుచే చచ్చుచున్నారు. ఈ బ్రేజిలు దేశము మన దేశమువలె పాములకును, పాము కాట్లకును చాల ప్రసిద్ధి. ప్రస్తుతపు సర్పముల క్షేత్రము ౧౯౦౭ వ సంవత్సరమున ప్రారంభింపబడెను. అంతకు పూర్వము ప్రతి సంవత్సర మాదేశమందు నాలుగైదు వేల జనులు పాములచే చచ్చుచుండిరి. జగత్ప్రఖ్యాతుడైన డాక్టర్ వైటల్ బ్రేజిల్ అను శాస్త్రజ్ఞుడు పాముకాట్లకు తగినమందును కనిపెట్టినవాడు. మంటుటకును పుట్టు చెరిగెనని చెప్పవచ్చు. విషము విషమమే కారణమగుచున్నదని వైద్యులు పూర్వమే గ్రహించి యుండిరి. [illegible] పాముకాటులకు వాడుకకు మందు కనిపెట్టినవారు వారా విషమునుండి మందు తయారుచేసి సర్పదష్టుని శరీరములోనికి ఇంజెక్షన్ ద్వారా నిచ్చెదరు. ఈనిమిత్తమై యీ పాముల దొడ్డి యేర్పాటుగుట, ఇచ్చటి పాములనుండి ప్రతి సంవత్సరము ౬౦ వేల సీసాల మందు (Serum) తయారుచేసి పంపుచున్నారు. ఈమందువలన నూటికి నలుగురు బాగగుచున్నారు. అలస్యమైన యిద్దఱును పూర్తిగా విషమెక్కి చావసిద్ధమైనతర్వాత యిచ్చుటచేత చచ్చుచున్నారు.

పాము ఒకతూరి కఱచినంతనే తన విషమునంతయు ఖర్చు చేసికొనదు. కావున నిప్పుడు బ్రేజిలు లోని రైతులు ఏమ్మొ పాము కఱచినవెంటనే యా పామును ఎర్పాటుగా పట్టుకొని సమీపమున నుండు పాముల దొడ్డికి తీసికొనిపోయి యిచ్చటి యధికారుల కిచ్చి వారివలన మందు తీసికొని బాగయి పోవుచున్నారు.

పాముమందు తయారు చేయు వైద్యులు పాము కోరములోని విషము మొదలు తీయుదురు. పామును తలపై గట్టిగా నదిమిన నది నోరు తెఱచును. పాముయొక్క రెండు కోరలసందున నొక సాచి యుంచిన అందుండి స్రవించిన విష బిందువులు కొన్ని గాజు అడుగుభాగమున పడును. ఒక గ్లాసు గిన్నెలో పట్టియుంచుదురు. ఇట్లు విషము తీయబడిన పామునకు కోరలందు మరల నెల దినములవఱకు విషము పుట్టదు.

పాముమందు తయారు చేయుదురు: పాము విషమును గొంచెము మొదటి దినము ఒక గుఱ్ఱము శరీరములోనికి ఎక్కించెదరు. ఈ ప్రకారము వరుసగా కొన్ని దినముల వరకిచ్చుచుందురు. అంతట యా గుఱ్ఱపు శరీరమందు విష మిమిడిపోవును. అట్టి గుఱ్ఱము నుండి రక్తము తీయుదురు, ఆ రక్తము నొకచోట ఇరువది గంటలుంచుదురు. ఆరక్తము ద్రవీభూతముగను, ఘనీభూతముగను రెండు భాగములై పోవును. ద్రవీభూతమగు దానిని గ్లిసరీనుతోగాని నీటితోగాని కలుపుదురు. దీనిని చిన్నచిన్న సీసాలలో నుంచి పాముకాటునకు వాడుదురు.

ఈ పద్ధతివలన నొక లోపము కలదు. ఏజాతి పాము కఱచినది నాగజంబంధమగు మందియ్యవలెను. లేకున్న లాభము లేదు. కావుననే యా దేశమందు పాము కఱచిన వారా పామును తీసికొని వైద్యశాలకు పోవును. అన్నిచోట్ల నిట్లు జరుగుట దుస్సాధ్యము. మన పూర్వులు కొన్ని వనమూలికలను విష చికిత్సకై కనిపెట్టినారు. అనేక స్థలములందు తప్పక బాగగుట చాలమంది యెఱుగుదురు. కాని మనవారు పాశ్చాత్యులవలె యేర్పాటులు చేయనందున నవి విషయము బయలు పడుటలేదు.

సారస్వత మందిరము

ఈశ్వర సభ

(10-8-1927)

(శ్రీ. రాజయ్యగారు)

విశ్వముభరించు భూస్థలి పీఠికగను, కుధరసందోహములు మహోపధ్యాయులన
నఖిలమును పాలించు యంబరంబు, నిలువు పశ్చిమ గగనండె వెలయుచుండ
భాను చంద్రులు మెలంగ దీపములపగిది, కానలందున్న వృక్షములవితతి
మందరోద్యాన వనముల సొంపుమీఱ, నంత నిరతము ప్రవహించునట్టి నదులు
వృక్షసంతతి నెల్లను వృద్ధిపఱుప, వ్యాజనమునకు వీచుచుండు పవనునిభంగి
శ్వసనమునకనుకూల సరణి విక్రమము దీర్చ, నమసమగు నిసర్గ శబలిమంబు నిఖిల
భూతసంఘాతములు పెట్టు పెంపులు వినుము, దుష్టులను ద్రుంచి బోచుచు శిష్టజనుల
పాలన చేయుచున్నయంతను నిర్వ్యాకులముగ, విశ్వరక్షకుడైన సర్వేశ్వరుండు

దీనపరామర్శ

(ముసిపట్ల పట్టాభిరామారావు గారు అష్టావధానులు)

కాలమెంతో? నరులెవ్వరో? నిధి వికారములెంతో? లేక మూకేముకోనో? యూ
శౌరికళేష్టి శాస్త్రములఫలింపక పోయెను నిక, చెప్పనే
పాలనసేసి భవ్యపరివర్తముతో సమానమెంచరివ్వనన్, రసా
క్ష్మాభవరాజ్యశక్తి ఘనవిస్తృతి గాంచినయట్టి ధ్రిగాత్రీ!

పలువురుస్నేహితుల్ గలుగు భాగ్యయుతుల్, పదిమందికిచ్చు మే
ప్పులు గలిగిన జాలు ప్రముఖోత్తములు కల్యాణపెన్ని కష్టముల్
గలిగిన ధైర్యమున్విడని గండరగండవు, గాని సైన్యపుం
కలముగనీవు దీనను కీర్తిపడగా జెవనేలో? నిష్ఫలా?

వ్యవసాయాదిక మైన వృత్తులధికుల్ బాటింపకే బూనినాం
డవు పేరాసను గాని తల్పలమదృష్టంబయ్యె నివింకనూ
నవుమున్నెంబు ధనాంధులౌదనులు నిన్నరిచాత్ముడున్నదో? బురా
భవ పాపార్జిత పాపమేమొ? యటునీ బాధింపెడిన్, దీనుడా!

చదువును, మాటనేర్పు, మతి చాతురి, కార్యపరత్వదీక్ష, యో
ర్పుదలః యింగల్పకోలు తనమంగగలవోట దనంతనే యతో
త్పాదనము గల్గినంత బుధపుంగవులా దెదరించులోనసే
కొదువయొనరిని నిను గల కోర్కులు గాంతమకోర్కులయ్యెనో?

మురకలు, సోమరుల్, ఖలులు ధూర్త సుఖస్ములు గాంచుచుండునే
న్నిలుపునదైనః నివతి, నిశేష మతోపదివానిశమ్మనదే
ప్రభువులుకున్ ప్రక్రియమునః బాల్యదినా సుఖుమింతచేదు ని
ష్కళంకమున్ సౌధ్యముపాలార్జనా విబుధోక్తి సవ్యరహా.

మురళీగానము వినుపింపు ముద్దుకృష్ణ

(కందిరాజు వేంకటకిషన్ రావుగారు)

సీ॥ ఘనతర ధ్యానగానముల్ గలిగియుండ
నీలసమహాస్యములు చెప్పనేలయుచుండ
తేటియుస్నా నీ గానవ్యమున్పునకును
మురళీగానము వినుపింపు ముద్దుకృష్ణ

సీ॥ స్నానమునకు పాండవగోపకామార్గతోడ
గూడుచుండియు సంగీత భోగమూర
వినగత్రిభంగుచుండి సంప్రీతితోడ
మురళీగానము వినుపింపు ముద్దుకృష్ణ

సీ॥ మిందవనిచుండబాలునా ప్రతోజ్జ్వలగుచు
ముద్దునెలిగదాయిక పెట్టితూప
ఆకట పిల్లన గ్రోవి గాలేకపోతి
మురళీగానము వినుపింపు ముద్దుకృష్ణ

సీ॥ అతిశయాగాన మాధురి రవము వినగ
జాడవేయక బుద్ధైన చేయువాదు
హృదయమురంగన హా యనుపించునట్టి
మురళీగానము వినుపింపు ముద్దుకృష్ణ

లుబ్ధప్రబోధము

(లక్ష్మీకాంత భానువకవులు)

నిక్కముగ శాస్త్రసంపదయును నిష్పలముగాన్యగిపైన గాని వి
శ్వస్త వసము గార్హ్యముల భాగ్యాన కంచుకట లేని లుబ్ధా
యు స్వప్నమై ప్రకాశమయి యాచకుల ప్రభావమ్మ జాగళ
స్వస్తన సౌపినంపౌవగాలును బోయి జేయు సేటకేకా

నవిబుధమాను కోకులకు గాంచ వమేకి దరిదుకొంచన
మ్మోవనికి నిత్యువింక మతికో యుపకారము లేని నూర్ఛవె
ము, వెరికి వాట్టునిచ్చెదవృధాంగలకోకి మతింగుగకోకి యిక
కింకిలి! యొత్తినగ్రహుల జెట్టునకోకపకి లుబ్ధసోదరా!

ఆపదలోనూటకేమి వేయటుకైన గడింపగ సత్కృతి గానిమ్ము
మంచను రామరామ! పికలాంగురుల సాటికమాడుమండిక
నిందమటుంచు వారికిపవింత ప్రసాదము, వేల్పుపెద్దను
కండదనగాయువంటెళ్లుగానోవరివాపిబోలు లుబ్ధనా!

అప్పువప్పుకోయుకంట నొరకన్నతో? శమ్మునవో! ధనమ్మగుగు
ర్పువినియమునుంచు గాని చెయువతుగానిని జెప్పును సేను తేయక
ని వినరు, త్రోక్కరిల్వనును నిల నొకిలి కంటకోపథం
బువలెనో? దేమి పాపఫలమో? పాదకట్టను లుబ్ధసోదరా!

నిప్పులుపీట పెట్టుకొని సిగ్గుమాపువ నిప్పునవుదుకా
గుచ్చుకి బుద్ధితో దని తలంపగ జేసితి, పెల్లవాళ, నిజా
పెంపుగపప్పుగాని యిక జేసిమ్ము లుబ్ధుడ! మంచితో మనజా
మచ్చికతోని సిరతన వచ్చిన నింద వాలుగు ఉచ్చులా

పాఠశాలలలోని పఠనీయ గ్రంథములు

శ్రీ శేషాద్రిరమణ కవులు

దేశ భాషలకు ప్రాముఖ్యము వచ్చుచున్న ఈ కాలమున నిజాము రాష్ట్రమునందలి గౌరవనీయులైనవారి పాఠశాలలయందు తెలుగు విద్యార్థుల సంఖ్య చాల హెచ్చుచున్నది. ప్రాథమిక శిక్షయంతయు దేశ భాషయందు [illegible] నాలుగైదు తరగతులు ప్రత్యేకించి [illegible] బోధింపబడు పాఠశాలలు లేవు. [illegible] మాత్రము నేర్చుకొన్న విద్యా[illegible] ఉన్నత [illegible] నాలుగవ తరగతి నుండి [illegible] ఆంగ్లమాధ్యమములో నున్నవి. ఇంతకు గాక ఉన్నత పాఠశాలలలోని పఠనీయ గ్రంథములను గూర్చి విచారణీయాంశము ఉన్నది. పాఠశాలలలోని పఠనీయ గ్రంథములలో తెలుగువి ఎంతకాలమునుండియో మార్పులేకున్నవి. సాధారణముగా ఒక పుస్తకము ఒక తరగతికి రెండు మూడు సంవత్సరముల కంటె హెచ్చుకాలము పెట్టుట నాగరిక లక్షణము కాదు. బ్రిటిషు ప్రాంతములందలి పాఠశాలలో రెండు మూడు సంవత్సరముల కొకమారు వారి పుస్తకములు మారుచుండుటచేత బాలురలో నూతనోత్సాహము కలుగుటయు, గ్రంథకర్తలు విలువగల పుస్తకములు వ్రాయుటయు జరుగుచున్నది. [illegible] మునందు బహుశా గ్రంథములు [illegible] పెట్టబడుట [illegible] ఉత్సాహింపుమనవి [illegible] గూడను ఇట్టి యవకాశములు ఇంతవరకు లేవని పైవారు గ్రంథ[illegible]లో [illegible] ప్రతి పుస్తకము నకు పాఠశాలలో ప్రవేశము చిక్కుచు పురాణ గ్రంథములందును [illegible] పంచతంత్రకథ [illegible] దేశములోనను గ్రంథములందును ఇట్టి సంశయములకు తావులేక పోయినను నాటికిని అనుజ్ఞ అవసరమై. [illegible] నమిది సంవత్సరముల నుండి ఒకే విధముగా పుస్తకములు వాడుచున్న పాఠశాలలు కొన్ని గలవు. ఈలోపములను నివారించుటకు కొంత కాలముక్రిందట ఉన్నత పాఠశాలల తెలుగు [illegible] ప్రొఫెసరు [illegible] రావుగారి అధ్యక్షత క్రింద సమావేశమై ఆంధ్ర గ్రంథముల పట్టికను సిద్ధపఱచి వీనిని ఉన్నత పాఠశాలలలో తెలుగులో [illegible] గ్రంథములుగా పెట్టవలయునని విద్యాశాఖాధికారులకు దెలియబరచిరి. సంవత్సరములు గడచుచున్నను ఇంతవరకు గ్రంథములు పఠనీయములుగా పెట్టు అవకాశము కలుగలేదు. నైజామునందలి టెక్స్టుబుక్కు కమిటీవారిలో ఆంధ్రులు లేరు. వారు విలువగల ఆంధ్రగ్రంథములను [illegible] తెలుగు భాషలో పెట్టించుటయు అవసరమైన క్రొత్తరకము గ్రంథములు [illegible] వ్రాయించుట అవసరము. ఇది ఈ దేశ దృష్టితో చూడదగిన అంశము కాదు. నన్నయ్య మొదలు తిరుపతి వేంకట కవులవరకు గల కవులెన్నియో ఉత్తమ కావ్యములు వ్రాసిరి. అందుండి పఠనీయ భాగములను ఆంధ్ర పండితులు సమావేశమై ఎన్నియుంచి దొరతనము వారి అనుమతికై యత్నించుట అవసరము. ప్రాథమిక విద్యాదానము దేశభాషలలో గఱపబడుటచే జాతీయతకుపకరించు ఉత్తమ గ్రంథము లెన్నియొ అవి పఠనీయ గ్రంథములుగా పెట్టునట్లు జేయుటకు ఆంధ్రులు ఆంధ్ర విద్యాంసులు దొరతనము వారిని గోరి సత్ఫలితములు బడయుట చాల యవసరము.

ప్రాచీనాదర్శము

([illegible] పండితుడు)

ప్ర — భూతకాలమునకు మరలుట అభివృద్ధి నిరోధక అభివృద్ధి కాటంకము కలిగించదా?

ఉ — కలిగించదు. [illegible] వడివడిగా పూర్వము పోకపోతే యేమియునగు, వెనుకకు తిరిగి చూచినచో పాత భారతీయ యువకులను భూతకాలమును స్మరించి, భవిష్యత్తున [illegible] చెప్పుచున్నాను. [illegible] యుద్ధ్యపింపజేయును. కనుక భారతదేశము పూర్వముకన్న సౌభాగ్యవంతముగ జేయుటకు యువకులు ప్రయత్నించవలయును.

ప్ర — మీరభివృద్ధి అంగీకరించుచున్నారు. మనము ప్రాచీనులకన్న అభివృద్ధి చెందియుండలేదా! కనుక భూతకాలము స్మరించుట కవసరమేమి గలదు?


ఉ — అభివృద్ధియా? ఔను, ప్రకృతి శాస్త్రము లయందును, యంత్ర నిర్మాణముల యందును, సౌఖ్య సామగ్రి సృష్టించుట యందును అభివృద్ధి చెందితిమి. కాని వీనికన్న గొప్పశక్తులు కొన్ని గలవు. అవియే ఆధ్యాత్మికశక్తులు. వీనిని ఋషులు కనుగొని యుండిరి. వీనిని ఆర్యులు ప్రేమించి గౌరవించిరి. మనశ్శక్తి యందును తపస్సునందును, త్యాగమునందును, యోగాభ్యాసము నందును ఆత్మశక్తి యందును, వేదములు, ఉపనిషత్తుల కాలమే నాటికన్న మించియుండెను. వారట్టి శక్తులు సంపాదించుటకై కోరుచుండిరి కాని ధనధాన్యముల కొఱకు గాదు.

ప్ర — మీరు స్వాతంత్ర్యము బడయుటకు ప్రబోధించుచున్నారు. మీరు అన్నివిధముల శృంఖలమును త్రెంచుటకై చెప్పుచున్నారు. కనుక మేము ప్రాచీన సంప్రదాయ శృంఖలము త్రెంచవలయును గదా.

ఉ — అట్లైన మీరు మొదట భూతకాలము గూర్చి తెలిసికొనవలయును. విజ్ఞానమే అంధకారమును పటాపంచలు జేయును. కొన్ని పోయినగు నాచారములు పూర్వమునుండి వచ్చుచున్నవని మాకు దెలియును. మనము శక్తి సంపాదించిన వీనిని విడువ గలుగుదుము. ఈశక్తి వలననే స్వాతంత్ర్యము లభించును. కాని ఈదురాచారములు వేదకాలమునాటివి గావు. ఇవి మధ్యయుగమున కల్పింపబడినవి. కావననే నాటి కాలచర్యలే త్రెంచుటకై కోరుచున్నాను. [illegible] విడువలయును. భూతకాలమునందు వర్తమాన కాలమునకు అది సూర్యునివలె ప్రకాశించుచుండును. అది ప్రాచీనమైనను ఎల్లపుడు నూతనముగా నుండును.

ప్ర — మనకు కావలసినది భవిష్యత్తుగాని భూతకాలము గాదు. కాన భూతకాలము గూర్చి చెప్ప నేల?

ఉ — నాకు భవిష్యత్తుమీద నమ్మకముండుట చేతనే భూతకాలము గూర్చి చెప్పుచుందును. భారతదేశము యొక్క భవిష్యత్తు వాస్తవమై యుండగలదు. అందువలననే ప్రాచీన సందేశము నాలకించుటకై యువకుల కోరుచున్నాను. ప్రాచీన ఆదర్శములు చెవి యొగ్గినచో మనము వానిని ప్రయత్నించి సాధించగలము. అప్పుడే భారతదేశము తన సహజశక్తి సంపాదించగలదు. ప్రాచీనాదర్శము ప్రస్తుతము అంధకారములో మార్గము గానక పెనగులాడుచున్న దేశములకు దివ్యజ్యోతివలె నిలచి అంధకారమును పటాపంచలు చేయగలదు.



వివిధ విషయములు

మహాత్ముని సంచారము

మహాత్ముడు ఈ నెల ౨౧ వ తేది కృష్ణ గిరి వెడల తలచుకొన్నారు అచ్చట ౨౦౦౧ రూపాయిలు పౌరులును ఋతంపాఠశాలవారును సమర్పించెదరట ప్రయత్నములు జరుగుచున్నవి

సత్యేంద్ర చంద్రమిత్రగారి వింత విడుదల

సుభాసు చంద్రబోసుగారితో అరెస్టు చేయబడిన సత్యేంద్ర చంద్ర మిత్రరు యం ఎల్ ఏ గారు మాండలేనుండి కలకత్తా చేరిరి ఫోనులో విని వీరిమేనల్లుడును నిర్మలచంద్ర చందరుగారును, ఘట్టమువద్ద వీరిని కలిసికొని చందరుగారింటికి అందరును వెళ్లిరి మిత్రరుగారు చందరుగారి యింట ౯-౧౧ రోజులుందురు ఊరేగింపు జరుగుటకు వీలు లేకపోయినది

వీరుబర్మాలో సింకను యేడుగురు ఖైదీలున్నారని తెలిపిరి వీరిలో ముగ్గురు వ్యాధిగ్రస్తులయియున్నారట వారు దేశబంధు దాసుగారు విడిచిపోయిన కార్యము రెట్టింపు నుత్సాహముతో నెరవేర్చెదమనియు, కొలది రోజులలో భారత శాసన సభా సమావేశమునకు బోయెదమనియు చెప్పిరి

భారత శాసన సభాధ్యక్షులు

గౌరవనీయులగు వి జె పటేలుగారు యూరోపు యాత్రనుండి తిరిగి స్వదేశమునకు ఆగస్టు ౯ వ తేది వచ్చిరి వీరు స్టాచూటరీ కమిషను యీ సంవత్సరాంతములో ప్రకటింపబడవచ్చుననియు, సంఘమునందు భారతీయుల సంఖ్య అతి స్వల్పముగ నుండవచ్చుననియు, సంఘమువారు ౧౯౨౯ నవంబరు నెలలో రావచ్చుననియు, మొదట ఇంగ్లండునందే విచారణ జరుగుననియు తెలిపిరి

అమెరికా అధ్యక్షులు

కూలిడ్జిగారు ౧౯౨౯ మార్చినందు తమ పదవినుండి తొలగి పోవుదురట వీరు రాబోవు యెన్నికలలో ప్రయత్నింపరట అందుచే వార్షా సంవత్సరము ఆయుధవిసర్జన సభ సమావేశపరుచరట. జెనీవాసభ భగ్నమగుటచే ప్రపంచశాంతియు, మూడు జాతుల యందును స్నేహమును కుదురదని వారు తలంచుచున్నారు.

బరోడా యువరాజుగారు

బరోడాయందు వరదల వలన నష్టముల పాలయిన రైతులకు విత్తనములను, వ్యవసాయ పరికరములను ఉచితముగ నివ్వవలెనని శాసన సభవారు ౨౦౦ వేల రూపాయిలు అంగీకరించిరి లక్ష్మీ విలాసము లోనగు బహుమతి మహారాణిగారొసగిన పదివేల రూపాయిలలో ౧ వేయి బీదవారలకు వస్త్రములిచ్చుటకును, మిగిలిన దానితో పాకలు వేయించుటకును నిశ్చయింప బడినది మహారాజుగారు ఇంగ్లండునందున్నారు. యువరాజుగారు మిక్కిలి సానుభూతి జూపుచున్నారు వారు రోడ్లయందు కాపలా గాయుచు బీదలకు సహాయము చేయుచున్నారు రాత్రులయందు దొంగలబాధలు కలవని తెలిసి లారీ చేత స్వయముగ గస్తు చేయుచున్నారు

నాగపూరు సత్యాగ్రహము

ఆగస్టు ౪ వ తేది అవారీ గారిచేత రెండవదినముత్సవము జరిగినది ఇంటింటికి తిరిగి వసూలు చేయగ రు ౨౦౦ వసూలయినవి సత్యాగ్రహ వలంటీరులను అరెస్టు చేసినచో తాముగూడ సత్యాగ్రహమునకు పూనుకొందుమనియు, ప్రయాణ మాపెదమనియు, సాంబమూర్తిగారు నుడివిరి

గుజరాతు వరదలు

ఇచట ఇండ్లు, పశువులు, సామానులు, పంటలు, ఎరువులు అన్నియును వరదల పాలైనవి ప్రజలు తినుటకు తిండిలేక అల్లలాడుచున్నారు ధన సహాయ మత్యవసరమయియున్నది గుజరాతు దీనస్థితికి వచ్చినదనియు, ఇతరులకు పదార్థములు పెట్టుచుండిన మూర్జరము నేడు తానే భిక్షపాత్రము చేబూనవలసి వచ్చినదనియు, కనుక ఇతర రాష్ట్రముల వారు సహాయము చేయవలసినదనియు, మహాత్మా గాంధిగారు వ్రాయుచున్నారు

రవీంద్ర కవీంద్రుడు

వీరు మలయాద్వీపమునకు ౨౦ జూలై నాడు చేరిరి మూడురోజులచట గవర్నరు గారి అతిథులుగ నుండిరి చీనా ప్రజలు కూడ వారిని సన్మానించిరి ఇచట రెండు బహిరంగోపన్యాసములు జరిగినవి జూలై ౨౫ తేది మలాక్కాకు బయలుదేరిరి

వంకనేరునందు తుపాను

అతివర్షముల వలనను, గాలిదుమారముల వలనను ఇచట రెండువేల గృహములు నాశనమయినవి పన్నెండు వృక్షములు పడిపోయినవి ముప్పదివేల నష్టము సంభవించినదని తెలియుచున్నది

మహాత్ముని పరము

మద్రాసు సంటలి కార్పొరేషను వారి శాలలయందు గాంధీ మహాత్ముని పటము ఉంచ వచ్చునని మద్రాసు ప్రభుత్వము వారనుజ్ఞయిచ్చిరి

సత్యరంజన బక్షిగారు

స్వార్డు సంపాదకులగు వీరు ౧౧ దివసముల కారాగార శిక్ష [illegible] ఆగష్టు ౬ తేది అలీపూరు జేలునుండి విడుదల చేయబడిరి వారి మిత్రులును బంధువులును, జేలు ద్వారమువద్ద [illegible] మొనగిరి.

మైసూరు మహారాజు రజతోత్సవము

ఈ యుత్సవమునకుగాను ఇప్పటికే మూడులక్షల రూపాయిలు వసూలయినవి ఇంకను రెండులక్షలు వసూలు కాగలవు. ఈ యుత్సవము ఆగస్టు ౮ వ తేదినుండి ప్రారంభమయినది ఈయుత్సవ సందర్భమున ౨౧ సంవత్సరములకు లోబడిన ఖైదీలందరు స్త్రీ పురుష వివక్షత లేక విడుదల చేయబడుదురు మిగిలిన ఖైదీలలో యోగ్యులగువారు నూటికి ౧౧ చొప్పున విడుదల చేయబడుదురు ఇతర ఖైదీల శిక్షాకాల పరిమితి తగ్గింపబడును ౪౦౦ రూపాయిల అప్పుకై జేలునందుంచబడినవారిలో మోసము చేయనివారిని, కేవలము దరిద్రము వలన శిక్ష నొందిన వారిని ప్రభుత్వమువారు విడుదల చేసి అప్పు మొత్తమును ప్రభుత్వము వారు చెల్లించెదరు

ఆంధ్ర ప్రకాశికా సంపాదకులు

ఏ సి పార్థసారథి నాయుడుగారు ఆగస్టు ౧౫ వ తేది చెన్నపురియందు కీర్తిశేషులయిరి. వీరు యెన్నియో నష్టములకోర్చి ఈ పత్రికను ప్రచురించుచుండిరి వీరి ఆత్మకు పరమేశ్వరుడు శాంతి నొసగుగాక!

బెట్టియాలో అల్లరులు

బీహారులోని చాంపరాను జిల్లాలో గల నీ గ్రామమున ఆగస్టు ౯ వ తేదిని హిందువులకును మహమ్మదీయులకును తీవ్రముగ కలహము జరిగినది గృహములు పరశురామప్రీతి చేయబడెను ౧౩గురు చనిపోయిరి ౧౦౦ మందికి గాయములు తగిలినవి దీనికి కారణము హిందువుల యూరేగింపు మసీదు వద్ద నుండి పోనీయకుండుటయే యని తెలియుచున్నది సాయుధులగు భటులువచ్చి అల్లరి అణచివేసిరి

శ్రావణ పౌర్ణిమ యగుటచే రాబోవు శనివారము పత్రిక ప్రకటింపబడదు

గో. ప.

గోలకొండ పత్రిక
ప్రభవ సంవత్సర శ్రావణ శు॥ ౧౨
బుధవారము

మైసూరు మహారాజా గారు

మైసూరు మహారాజాగారగు శ్రీకృష్ణ రాజేంద్ర ఒడయారు బహద్దరు [illegible] గారి రజతోత్సవము ఆగస్టు [illegible] తేదినుండి జరుగుచున్నది. మైసూరు మహారాజా గారు స్వదేశ సంస్థానాధీశులలో మిన్నయని [illegible] వీరు [illegible] తేదిన [illegible] కాశీహిందూ విశ్వవిద్యాలయము [illegible] నెన్నుకొనబడిరి. వీరు తమ రాష్ట్రాభివృద్ధి [illegible] మార్గములు [illegible] రాష్ట్రములలో [illegible] వీరు [illegible] రాజకీయ సంస్కరణలు [illegible] మైసూరు రాష్ట్రము బ్రిటిషు ఇండియాతో సరిసమానము [illegible] విద్యాలయములు [illegible] మహారాజుగారి సర్వమత [illegible] మైసూరు రాష్ట్రమున [illegible] ప్రత్యేక విశ్వవిద్యాలయము స్థాపించి యున్నారు. వీరు విజ్ఞానవంతులు, ధర్మపరాయణులు. హిందూ శాస్త్ర గ్రంథముల యందు చెప్పబడిన రీతి తమ రాజ్యమును పాలించుచున్నారు. భగవద్గీతా వాక్యానుసారము [illegible] వీరి పాలితులు సౌఖ్యము [illegible] చుందురు. ఇట్టి ఆదర్శ పురుషుని పరమేశ్వరుడు సదా ఆయురారోగ్యైశ్వర్యము లుప్రసాదించుగాక! వీరు సర్వదా మైసూరు రాష్ట్రమును ప్రజానురంజకముగ పాలించుచుందురు గాక!

కె. వి. లక్ష్మణ రావు

ఆంధ్రభాషకమూల్య సేవ జేసినట్టియు, ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము మున్నగు యుద్గ్రంథములు రచించినట్టియు, కొమర్రాజు లక్ష్మణరావుగారు కీర్తిశేషులైరి గత ౧౨వ జూలై నాటికి నాలుగు సంవత్సరములు గడచినవి. ఆతేదిన స్మారకసభలు జరుగవలసి యుండెను. కాని యేమో యీ సంవత్సరము జరుగలేదు. గత ఆదివారము కృష్ణదేవరాయల ఆంధ్రభాషా నిలయమువారు సభజరిపి [illegible] ధర్మమును నెరవేర్చుకొనిరి. ఈసభ [illegible] గాడేపల్లి సూర్యప్రకాశరావుగారు [illegible] సూచించిన విషయములు కృష్ణదేవరాయలు ఆంధ్రభాషా [illegible] లక్ష్మణరావుగారు [illegible] విజ్ఞాన సర్వస్వము [illegible] ప్రయత్నించవలయు [illegible] రచయితలు [illegible] యను, ఈ కార్యము గ్రంథాలయము [illegible] సంఘ పక్షమునకో జరుగవలయు [illegible] రాబోవు సంవత్సరము [illegible] వర్ధంత్యుత్సవము [illegible] లక్ష్మణరావు గారిచే స్థాపింపబడిన విజ్ఞానచంద్రికా గ్రంథమండలి [illegible] యందెన్నియో శాస్త్రగ్రంథములు వెలువడినవి. పంతులు [illegible] అయ్యదేవర కాళేశ్వరరావుగారి కార్యదర్శిత్వమున [illegible] గ్రంథములు వెలువడవలె [illegible] బ్రిటిషాంధ్ర దేశమునకు [illegible] జరుగుటచే [illegible] వెనుకబడి పోవుచున్నది.

లక్ష్మణరావుగారి స్మారక చిహ్నమాంధ్రదేశమున నుండవలయునన్న వారి ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము సంపూర్తి జేయుటయు శాస్త్రగ్రంథములు ప్రకటించుటయు, శాసన పరిశోధనలను పరిపూర్ణము గావించుటయు [illegible] చరిత్ర రచియింపుటయు తప్ప ఇతరములు గావు. రావుగారి యాత్మకప్పుడే శాంతికలుగును. భౌతిక దేహము వీడుటకు నాలుగు గంటల పూర్వము వరకు ఆంధ్రమాతను గొలుచుచున్నట్టి లక్ష్మణరావు గారాంధ్ర యువకుల కాదర్శప్రాయులై యున్నారు. రావుబహదూర్ కందుకూరి వీరేశలింగం పంతులు గారాంధ్రులను సాంఘిక [illegible] ఆంధ్రభాష ప్రవహించినట్లు జేసిరి. లక్ష్మణరావుగారు వారి [illegible] వీరిరువురి కృషి కలననే ఆంధ్రభాష నేటిస్థితికి రాగలిగినది. ప్రత్యేక విశ్వవిద్యాలయమును కర్తృత్వ పొందినది. లక్ష్మణరావు గారివంటి మహాపురుషుడు ద్భవిల్లుటచే మనమందరము గర్వింపదగియున్నది. ఇకనైన ఆంధ్రులు వారి స్మారక చిహ్నమును చిరస్థాయిగ నుండునట్లు విజ్ఞానచంద్రికా మండలిని, ఆంధ్రవిజ్ఞాన సర్వస్వమును, ఉద్ధరించి రాబోవు సంవత్సర వర్ధంత్యుత్సవము వరకు కార్యరూపమునకు దెచ్చెదరు గాక!

ఉస్మానియా విశ్వ విద్యాలయము నూతన బి ఎ

మన విశ్వవిద్యాలయము యొక్క బి ఎ పరీక్షాఫలితములయందు రెండవతరగతి, మూడవ తరగతి యందుత్తీర్ణులైన వారిలో కొందరి [illegible] "గతిశాస్త్రము తప్పినారు" అని ప్రకటింపబడి యుండెను కదా. గనిన [illegible] "ఉత్తీర్ణులైనట్టా! తప్పిపోయినట్టా" యను [illegible] పోలుస్తా [illegible] అభ్యర్థులలో [illegible] శ్రీయుత మాడపాటి రామచంద్రరావు [illegible] గారిని దర్శించగా "మీరు ఎం ఏ కేక ఎల్ ఎల్ బి కి చదువవచ్చును, కాని డిగ్రీ మాత్రము [illegible]" అని [illegible] ఇచ్చిరి [illegible] వారు దరఖాస్తు పెట్టగ తుదకు ఫ్యాకల్టీ (Faculty) సంఘము [illegible] గతిశాస్త్రములో మాత్రము తప్పి [illegible] వారందరును ఉత్తీర్ణులైనట్లు [illegible] యుంచిరట. దీనివలన ఎందరో అభ్యర్థుల [illegible] ఈ విషయమును విశేషముగ కృషిసల్పిన మాడపాటి రామచంద్రరావు గారిని మేమభినందించుచున్నాము. "[illegible] మాడె [illegible]" [illegible] అభ్యర్థులకు న్యాయము చేసిన విశ్వవిద్యాలయాధికారులు ప్రశంసార్హులు.

శ్రీ శేషాద్రిరెడ్డి వకీలుగారు

వీరు హైదరాబాదు నందు వకీలుగా ఉండి సత్యసంధులుగను, విద్యాప్రియులుగను, ఆంధ్ర సంస్కృతములందు మంచి పాండిత్యము గల వారుగను, ఖ్యాతిగాంచియుండి ఇటీవల స్వగ్రామమగు తూప్రాను నందు పరమపదించిరి. వీరు పలు విద్యాసంస్థలకు సహాయకులు. ఎన్నియో పత్రికలను స్థాపించినవారు. విశిష్టవర్తనులు. నిజాం రాష్ట్రములోని యాంధ్రులలో నిట్టివారు లేకుండ బోవుట మిగుల దుఃఖదాయకము. పరమేశ్వరుడు వీరి యాత్మకు శాంతి ప్రసాదించుగాక!

నావికబల నిర్ణయసభ

జినీవాయందు జరుగుచున్న నీసభ ఈ సారము అంతమొందినది. పర్యవసానమే మియు లేదు. ఇంగ్లాండు వారికే మార్పును చేయగూడదని సూచింపబడెను. బ్రిటిషు వారు తమ వర్గము వదులుటకొరకు నౌకల సంఖ్య హెచ్చుకొనవలయుననియు, యుద్ధ నౌకలకు మీదికి ముడిబెట్ట గూడదనియు, యుద్ధ నౌకలసంఖ్య అమెరికా సమానముండవచ్చుననియు, వాదించిరి. అమెరికావారు అన్ని నౌకల లెక్కించి దాని సమానముగ తమ నౌకల నుంచెదమనియు, అవసరమగుచో వాణిజ్య నౌకలు యుద్ధనౌకలుగ మార్చవచ్చుననియు ప్రతివాదించిరి. ఇందువలన సభయందు ఏకాభిప్రాయము గలుగకపోయెను. అయినను ఈ పర్యవసానము పరస్పర మైత్రికి భంగము కలిగించదనియు సభ్యులు సంతసించుచున్నారు. ప్రెసిడెంటు కూలిడ్జి గారు ఉభయజాతులమధ్య స్నేహము కలుగుటచే ప్రపంచశాంతి యసంభవమని అభిప్రాయపడుచున్నారు. ఒక నావికదళము తగ్గించినను తగ్గించకపోయినను లాభమేమి? ప్రపంచశాంతి చేకూర్చవలయునన్న సైన్యములును నావికాదళములను తగ్గింపవలయును. అనగా యుద్ధ సామగ్రిని తగ్గించుట శ్రేయస్కరము. అప్పుడే పరస్పర ద్వేషములు తొలగిపోవును. ఇప్పుడొక జాతి వేరొకజాతిపైదండెత్తునను భయము కలిగియున్నది. ఒకజాతి రెండవ జాతికి తెలియకుండ రహస్యముగ తమ బలమును వృద్ధిజేసికొనుచున్నది. యూరోపు ఖండమునందలి వివిధ జాతుల హృదయ పరివర్తనము కలుగు వరకిట్లే జరుగుచుండును గదా!

కన్వెన్షన్ సభ

సైమనుకమిషను గూర్చి మౌలానా మహమ్మదలీ సా॥ వెలిబుచ్చిన అభిప్రాయము గమనింప దగియున్నది. వారిట్లు కమిషను వలన లాభము లేదనియు, బ్రిటిషు ప్రభుత్వము నిజముగ భారతదేశమునకు స్వాతంత్ర్యమొసగ దలచినచో భారతీయ వివిధ పక్షనాయకుల సభజరిపి వారిచే రాజ్యాంగ విధానమును తయారుచేయించ వలయుననియు, దాన్ని యథాతథముగ అంగీకరింప వలయుననియు చెప్పిరి. వీరిప్పుడు సూచించిన అభిప్రాయములు [illegible] స్వాతంత్ర్య ప్రియు [illegible]

సభలో హిందువులు [illegible] అందరు ఇస్లాము మతమును స్వీకరింప వలయుననియు చెప్పెదరు. హిందూ మహమ్మదీయులు కలసియున్న సభయందు వేరొకరీతి వెల్లడించెదరు. అందుచే మహమ్మదలీ సా॥ ఒకరా ఇద్దరా అని ఆశ్చర్యము నొందుట కవకాశము గలుగుచున్నది.

బరోడా యువరాజుగారు

ఇటీవల వరదల వలన బరోడా యందు తీరని నష్టము కలిగిన వార్త మా పత్రికా పాఠకులకు విదితమే. ఈ సందర్భమున సహాయము చేయుటకు గాను బరోడా శాసనసభ వారంగీకరించి యున్నారు. మహారాణీ గారు న్యాయముగ ఏడివేల మొత్తము మొసంగి యున్నారు. అయినను ప్రజలకు సహాయము చేయుటయందు నిరుపమానముగు సేవజేయుచున్న యువరాజు గారు మిక్కిలి ప్రశంసనీయులు. [illegible] వారు స్వయముగ వీధుల వెంట వృద్ధులకును, బీదలకు సహాయము చేయుచున్నారట. దొంగలు బీదల మిగిలిన పాత్రసామగ్రి దోచుకొనుచున్నారని తెలిసి రాత్రివేళ లారి హస్తమునందిడుకొని తిరుగుచున్నారట. వీరి ప్రజాభిమానము, ఔదార్యము గాంచిన ప్రాచీన రాజులు జ్ఞాపకమునకు వచ్చెదరు. రాజులిట్టి రీతి యుండవలయును గదా!

గణపత్యుత్సవ ప్రదర్శనము

గౌలీగూడెమునందలి గణపతి మందిర సార్వజనిక గణపతి యుత్సవ పక్షమున, స్త్రీ పురుషుల చేతి పనులయొక్క ప్రదర్శనము వినాయక చవితినాడి [illegible] సోదర సోదరీమణులెల్లరును ప్రదర్శనమునకు పంపగోరు తమ వస్తువులమీద తమ నామములను, విక్రయింప గోరుచున్నయెడల వాటి వెలయును వ్రాసి [illegible] ఆగస్టు [illegible] సరియైన [illegible] ఫసలీ [illegible] ప్రార్థితులు. [illegible] ఎన్నుకొనబడిన కమిటీ వారిచే శ్రేష్ఠములుగా నిర్ణయింపబడిన వస్తువుల యజమానులకు ఉత్సాహకమునకై పారితోషికము ఇవ్వబడును.

పోటి పరీక్ష

భాగ్యనగర గణపత్యుత్సవ సందర్భమున యుక్త భాగ స్నాయువికాసము (Symmetrical Muscular Development) గలవ్యక్తుల పోటీపరీక్ష [illegible] ఆగస్టు [illegible] (వినాయక చతుర్థి) రోజు, సాయంకాలము 5 గంటలకు, గౌలీగూడ [illegible] జరుగును. పోటీలో పాల్గొనువారు [illegible]

బాహుమూలముల కొలత (ఉబ్బించినప్పుడు) [illegible] అంగుళములు
మెడకొలత 14
పిక్కలకొలత 13,

పోటీలో పాల్గొనువారి అందరిలోను ఎక్కువ వెడల్పు [illegible] గలవారికి ఒక చిన్న పారితోషికము గలదు.

నోటు—

[illegible] శరీర [illegible] పోటీ పరీక్షయందు ప్రవేశింప [illegible]

చిరునామా
వి. ఎల్. కావళే
[illegible] కార్యదర్శి
గౌలీగూడెము హైదరాబాదు (దక్కన్) వి. ఎల్. కావళే

హిందూ నాగరికత

శ్రీయుత [illegible] గారి
ఉపన్యాసము

[illegible] ప్రాచీన నాగరికతా చరిత్ర [illegible] రోమనులు, గ్రీకులు, [illegible] హెబ్రూలు మొదలగు జాతుల వారందరును హిందూ ధర్మములను, సాంప్రదాయములను అనుసరించి యుండిరనియు [illegible] యొక్క నామాంతరములని [illegible] యుండెననియు, పూర్వము బాబిలోనియను దేశీయులు శివుని "[illegible]" అను పేరను [illegible] అను నామమునను ఆరాధించిరనియు గ్రీకులు స్వర్గమును "కైలాస్" అని వ్యవహరించిరనియు, కైలాసము యొక్క వికృతియనియు [illegible] స్వర్గ [illegible] భారత దేశ [illegible] పశ్చిమ దిక్కునకు అచట [illegible] అని పిలువబడుచున్నది. [illegible] అచట నివాసము ఏర్పరచుకొని [illegible] ఆహారము [illegible] హిందువులు ఎక్కువ మతపరులుగ ఉండుటవలన ఆధ్యాత్మిక యోగము, వేదాంతశాస్త్ర పరిచయము [illegible] మొదలగు వారు ఆధ్యాత్మిక తత్త్వవేత్తలయ్యును మహాయుద్ధములందు శత్రువుల నిర్జించి యుండలేదా? [illegible] పాలించిన [illegible] విశ్వాసము గలిగి యుండలేదా? భారతీయుల ఆధ్యాత్మికోన్నతి నిలిచి యుండనేగాని ఇహలోకాభ్యుదయమునకు ఆటంకము ప్రతిబంధకము [illegible] ఆధ్యాత్మిక [illegible] శాశ్వతముగ నిలుచునది. ప్రాచీన ధర్మములను ప్రాచీన సాంప్రదాయములను [illegible] ప్రతిష్ఠాపనల [illegible] గ్రీకు రోమను నాగరికతలు బుద్బుదములవలె [illegible] పోలేదా? కావున ఆధ్యాత్మిక సందిగ్ధ [illegible] కాలము నిలువజాలదు. భారతీయులు కేవల ఐహిక దృష్టిచే [illegible]

స్థానిక వృత్తాంతములు

రాజా ప్రతాప గీర్జిగారు

గుజరాత్ వరదల సహాయ నిధికి రాజా ప్రతాప గీర్జిగారు అయిదువేల రూపాయిల విరాళము దయచేసిరి

బి ఎ విద్యార్థులు

ఉస్మానియా విశ్వ విద్యాలయ బి ఎ పరీక్షయందు నీతిశాస్త్రము (Ethics) విషయమునందీసంవత్సరము ఫేలయిన అభ్యర్థులను ఎం ఏ పరీక్షయందు చేర్చుకొన బడునట్లనియు వారికి పట్టాలొసంగ బడునవియు విశ్వ విద్యాలయ రిజిస్ట్రారుగారు ప్రకటించియున్నారు

డ్రాయింగు పరీక్ష

బొంబాయి డ్రాయింగు ఎలిమెంటరీ గ్రేడు పరీక్ష ౨౬ ౨౮ సెప్టెంబరునను, ఇంటర్మీడియేటు పరీక్ష సెప్టెంబరు ౨౯, ౩౦ అక్టోబరు ౧ తేదులయందు జరుగును ఎలిమెంటరీ పరీక్షకు ప్రవేశ రుసుము రెండు రూపాయిలు ఇంటర్మీడియేటుకు మూడు రూపాయిలు ఇంతియుకాక నాలుగణాలు ఎలిమెంటరీ అభ్యర్థులును ఆయిదణాలు ఇంటర్మీడియేటు వారును ఇవ్వవలసియుండును ఫేసు, మతము భాష మొదలగు వివరములతో ౨౧ అగస్టులో పల దరఖాస్తులు పంపవలయునని బల్దా విద్యాశాఖ సదరు మొహతెమింగారు ప్రకటించియున్నారు

పరస్పర కలహము

గుల్బర్గా జిల్లా గడ్డంపల్లి అను గ్రామమున శరణప్ప అనువారు ౨౦ మందితోను అప్పాజియా యను ఇతర ౨౦ మందితో తుపాకులు లాఠీలు గొని కలహించి చావిడి సమీపమున అప్పాజియా పాట్లీగారొకరు తుపాకి ప్రేల్చి శరణప్ప పాట్లీ వారిని గాయ పరచెను విచారణ జరుగుచున్నది

మిస్టర్ ప్రిండర్ ఘాస్టు

వీరికి దినాయి [illegible] నుండి ఒకనెల మాత్రమే సెలవిమ్మియను ఆర్థిక శాఖనుండి అనుజ్ఞ సంగమైనది

ప్రభుత్వసభ మదర్గారు

అబ్దుల్ జలీల్ సాహెబ్ సైనిక శాఖయందు తాత్కాలికము పనిజేయు చుండిరి నవాబు సదరు యారుజంగు బహద్దరు వచ్చుటచే ఈపదవి అవసరముండదు కనుక అబ్దుల్ జలీలు సాహెబ్ తమ పూర్వ పదవియగు ప్రభుత్వ సభ మదర్గారు పనికై నియోజితులయిరి

దీర్ఘకాల సెలవు

హైదరాబాదు ప్రభుత్వమునొక్క దీర్ఘకాల సెలవుగుగల మిస్టర్ కెమ్మిన్ సన ప్రభుత్వమువారి కోరికపైన ఇచటికే రానున్నారు వీరి ఖర్చులు ప్రభుత్వమువారే భరించెదరు.

పోలీసుదారోగాల [illegible] పరీక్ష

[illegible] పరీక్ష [illegible] నుండి ప్రారంభమగునని ప్రకటింపబడెను

ఉస్మానియా కళాశాల

ఈ కళాశాలాధ్యక్షులగు అబ్దుర్రహిమానుఖాన్ సాహెబ్ స్థానమున మిస్టరు ఎండర్సన్ గారు నియమింపబడినారని ప్రకటింపబడినది ప్రభువుగారు ఫర్మానుద్వారా ఆజ్ఞాపించిరే కాని ఇంతవరకు నియమింపబడలేదు సెనేటు సభకూడ జరుగలేదు

కె వి లక్ష్మణరావు వర్ధంతి

గత ఆదివారము సాయంకాలము ౬ గంటలకు శ్రీకృష్ణదేవరాయల ఆంధ్ర భాషానిలయమున కీ శే కొమర్రాజు వేంకటలక్ష్మణరావు ఎం ఎ గారి వర్ధంత్యుత్సవము గాడేపల్లి సూర్యప్రకాశరావు ఎం ఎ ఎల్ టి గారి యాజమాన్యమున జరిగినది సభకు సుమారు నూరుమంది వచ్చిరి ఆరంభమున కోదండ రామారావుగారు అధ్యక్షుల నెన్నుకొనిరి ఎ అనంత రామయ్యగారు బి ఏ ఆమోదించిరి మాడపాటి హనుమంతరావు పంతులుగారు లక్ష్మణరావుగారి జీవితమును, వారి భాషాసేవయును వారి గుణగణములను ప్రశంసించుచు సుమారు ఒక ఘంటకాల ముపన్యసించిరి ఆదిరాజు వీరభద్రరావు గారు వారి ఆంధ్ర భాషా రచనలగూర్చి కొంతసేపు మాట్లాడిరి అంత అధ్యక్షులు గ్రంథాలయమువారైనను, ఇతరులైనను వారి జీవితచరిత్ర ప్రకటించవలయు ననియు, ఆంధ్రవిజ్ఞాన సర్వస్వముపూర్తి జేయుటకు పూనుకొనవలయును ముందు వర్ధంతివరకు వీనిలో నేదైనను జరుగని దీవర్ధంతి యుత్సవమున కెంతో రాణింపదనియు యుద్బోధించిరి అనంతరము నిలయ కార్యదర్శిగారు ఉపన్యాసకులకును, అధ్యక్షులకును ప్రేక్షకులకును, కృతజ్ఞతావందనము అర్పించిరి సభ సుమారు ౭౹౹ం కు సమాప్తమయ్యెను

వాధోనా అల్లరులు

(నిజాంవిజయ పత్రికనుండి)

నాందేడు జిల్లాలోని వాధోనాయందు పీర్లపండుగ దినములలో మహమ్మదీయులు హిందూ దేవాలయములో జొరబడిన విషయము ఇంతవరకు ప్రకటితమైనదిగదా ఈ విషయమున విచారణ మైసాయను గ్రామమున ౨౫ [illegible] ఆరంభమైనది నాందేడులోని సదరు మున్సిపుగారు మాల్వీ మహమ్మదాలీగారీకార్యమునకై ప్రత్యేకముగా మైసాకు వెళ్ళినారు అల్లరులు జరిగిన స్థలము వాధోనా సదరు మున్సిపుగారి ప్రధానస్థలము నాందేడు ఈ రెండింటిలో ఎదేని యొకచోట విచారణ జరుపుట క్రమముగానుండును కాని [illegible] ఎవరో తోచుటలేదు, ఈ స్థలమున విచారణ జరుపుటయందు అధికారుల కేదేని అనుకూల ముండవచ్చును కాని [illegible] వాధోనా వాసులకు మాత్రము ఇది అననుకూలము వాధోనా [illegible] మైసాకు [illegible] లభించుటలేదు, [illegible] విషయములు [illegible] ఏల? [illegible] పక్షమున ప్రసిద్ధిగల (౫) గురు [illegible] సాక్షి [illegible] లను హింసపెట్టుచున్నారనియు [illegible] దొరకలేదట సాంగ్లీములో కలరా ఉన్నందున [illegible] పల్లెలవదలి, వకీలును వచ్చుటకు అంగీకరింపలేదట! మైసెస్సుర మహమ్మదీయ వకీళ్లను [illegible] చేయుచుండిరే వచ్చిరి వారి త్యాగశీలము మెచ్చ దగియున్నది [illegible]గారు'' (తాలూకా [illegible]) లోని వకీళ్లకూడ "అనివార్య'' కారణములచే [illegible] కేసులో చేరి [illegible] అనవసరమైన [illegible] పర్బని జిల్లా పోలీసు మొహతెమిము మాత్రము వాధోనా దరంతరమును అసహ్యించుకొనుచున్నారు [illegible] మున సర్కారు పక్షమున పనిచేయుచున్న వకీలుగారు కూడ జాగ్రత గలవారుగా కనుపడుచున్నారు ౨౫ [illegible] నాడు ముఖ్యసాక్ష్యము జరిగినది ప్రతి దినము ఒకరిద్దరి సాక్ష్యము జరుగుచున్నది కనుక విచారణ దీర్ఘమగునని తోచుచున్నది గాయపడిన (౧౫) గురిలో నలుగురు శరీర స్వస్థతకై మైసాకు రాజాలరైరి మిగిలిన ౧౧ గురును సాక్షులును కలిసి ౨౦, ౨౫ మంది [illegible] నుండి మైసాకు వచ్చియున్నారు

బి ఎ పరీక్షా ఫలితముల అనుబంధము

ఉస్మానియా విశ్వవిద్యాలయ బి ఏ పరీక్షయందు ఈ క్రింద పేర్కొనబడిన వారు కృతార్థులైరి

గోండోపంత్ షేంద్రకర్ ఉదయరాజా శేషగిరిరావు, మాడపాటి రామచంద్రరావు, అశ్వత్థరావు బలకుసెరి, సత్యనారాయణ శాస్త్రి భగ్వాన్ రావు చాపట్ గాంకర్

హైదరాబాదు సహకార కేంద్ర సంఘము

సహకార శిక్షణా తరగతి

సహకారోద్యమమునకు సంబంధించిన శిక్షణా తరగతి ఈ నెల మొహారు (౧౩ అగస్టు) నుండి ప్రారంభింపబడును రెండు నెలల విద్యా విధానము దిగువ కాలములయందు ఉపన్యాసము జరుగును

ఉదయము ౭౹౹ నుండి ౧౦౹౹ వరకు

సాయంత్రము ౫ నుండి ౭ ,,

ఖాన్గీ విద్యార్థులంకరిసము మెట్రిక్యులేషను పరీక్షయందుత్తీర్ణులయి యుండవలయును సహకారోద్యమము అర్థశాస్త్రము, లెక్కలు వ్రాయుటు, తనఖీ బ్యాంకింగు విషయములగూర్చి యుపన్యాసములు జరుగును ప్రతివిద్యార్థి నెలకు రు॥ ౩ ఫీసు చెల్లింపవలయును కోర్సు పూర్తియయిన పిదప పరీక్ష జరుగును. కృతార్థులయిన విద్యార్థులకు [illegible]

[illegible]

కన్వెన్ మహాసభ

మౌలానా మహమ్మదలీగారు ప్రభుత్వమువారిచే నియమింపబడనున్న రాయలు కమీషనుకొర్కు తమ యభిప్రాయమును తెలుపవలెనని అసోసియేటెడ్ ప్రెస్సు ప్రతినిధి కోరగా నో చేంబర్లు (జహౌస్కు రణవాదులు) అభిప్రాయముగ నిట్లు తెలిపిరి:—

బ్రిటిషువారు భారతదేశమును సృష్టించలేదు. ఇంగ్లాండును వారు సృష్టించిరో ఆ సృష్టికర్తయే ఇండియాను గూడ సృష్టించెను

బ్రిటిషుజాతి పరుల పీడించు స్వభావముగలదని నాకు నమ్మకము కలిగెను. మనము వారిపై నాధారపడియున్న హీనప్రజాతిగను మనదేశము వారి రాజకీయ పరిశ్రమికి కార్యములకు నుపయోగపడు తరఫరా జేయు గిడ్డంగిగను జూచుచున్నారు. మన రాజకీయజ్ఞానము వృద్ధిజేయు వారు పాటుబడరు.

మహాత్మా గాంధిగారి విధానమే అత్యుత్తమమైనదని నాకు అసహాయోద్యమమును గట్టి సువిదిత యయ్యెను. కానివారు అధారపడవలసి వచ్చిన భారత జాతి స్వభావము యింకను పరిపక్వము చెందలేదు. మన నాయకులలో కొందరి స్వార్థపరత్వము అధికారాడంబరములకు నాయకుడు [illegible] అనిష్టవాల్పలం [illegible] చములకే ప్రభుత్వమువారికి లోబడుట ఉద్రేకపూరితులగు జనాంగము మెప్పుబడయుటకై సాంఘిక ద్వేషము లను పురిగొల్పుట. యింకన్నియు గాంధిచివో బ్రిటీషువారు చేయి కలిపి స్వరాజ్యము సాధింపుటకెంతకాలము పట్టునని నాకు తోచుచున్నది. చేయి కోశ [illegible] ములుగనిది రాదని నా నమ్మకము. కొత్తగ త్వరలో రానున్న కమిషనుతో నాకేమియు పనిలేదు. ఈ సంఘమువారు మనలో ఆత్మశక్తి పురికొల్పు ఔషధమును జేసిరి సముద్రముల వినోదముగా వచ్చి మనకు నూరిపోయుదరు. ఆత్మశక్తి లేని స్వపరిపాలనము చేయరాదు. ఇదివరకె పన్నుల భారముచే క్రుంగిపోవుచున్న భారతీయుల నెత్తిపై యీ సంఘమువారి ప్రయాణపు ఖర్చులేగాక వారు యింగ్లాండులో నుండు దినముల ఖర్చు కూడ పడ్డబడును. ఇన్ని ఖర్చులు భరించిన పిదప యీ సంఘము వారివలన మనకు లాభమేమి? ఇండియా ప్రభుత్వ చట్టమును సవరించుట ఈ సవరణ లేకొకసారి చిప్ప మన చేతికిచ్చి లోనిసారమును బ్రిటీషు అధికారులకును, బ్రిటీషు వ్యాపారస్థులకు నొసంగును. మనకు స్వపరిపాలన రూపము మాత్రము నొసగబడును కాని మన యిష్టప్రకారము గాక బ్రిటీషు అధికారుల యిష్టప్రకారము ప్రవర్తించుటకు అధికారముండును. మనము స్వతంత్రముగా ప్రవర్తించినచో వెంటనే వైస్రాయిగారు వీటో లేక పునరుద్ధరణాధికారముల నుపయోగించి మనల వెనుకకునెట్టి ఆర్డినెన్సును జారీచేయుదురు. బ్రిటీషువారు తెలివి తక్కువ వారు కారు. మన కిప్పుడిచ్చిన యీ మాత్రపు పరిపాలనాధికారమునకైన మనము తగమని చెప్పు టోరీపక్షపు అధికారులను పంపిరి. పక్షపాతమైన ఫలితములు వలనేయునది పట్టా జానము 20-వ శతాబ్దమున విద్యాధికులగు భారతీయులను పశుపక్ష్యాదులని కర్చగ వలెనేమో తెను. సంఘమునకు అన్యాయముగా ఒక మాటలేని తగు మితవాదిని (లిబరల్సు) నియమించెను. అంతటితో మన భారతీయ పండితాయులు తమవంటి వారినే నియమించినందుకు సంతసించెదరు. అంతకన్న మాటల బోరు అగు కార్మిక సభ్యులు కొందరిని సంఘమునందు చేర్చినచో అంతేకాని మాక్డోనల్డు, కాకు వంటివారిని నియమించరు. ఈ ఉపన్యాసములు వ్యాసములను చెప్పు యొక్క [illegible] పాటుపడి అగ్ని మంటలలో నెలగిన భాయి [illegible] మాక్డొనాల్డుగారి అనుచరులు నియమింపబడిరి. రామ్సే మాక్డొనాల్డుగారితో పాటు సమర్థులు ప్రభుత్వోద్యోగులకు అతిథులుగనుండి వారి అధికారము [illegible] కష్టపెట్టుట కేమియు యత్నింపకున్నను. మన కాగల సభ్యుల సభలో ప్రశ్నలు వేయుటకు [illegible] నిచ్చి [illegible] భారత దేశమునకు స్వరాజ్య [illegible] కారాదు

దేశమునకు స్వరాజ్యము కోరుచున్న రాజకీయ సంఘమువారికి పర్యాటకులు [illegible] శాశ్వతమైన పరిపాలన పొందగలుగుటయే [illegible] దేశము భారతీయులకు నమ్మకము కలిగింపు దేశమే ఇష్టము ఎక్కువ హిందూ ప్రభువులకు సంబంధించి వెంటనే ఇండియను కన్వెన్షను సమావేశపరచి భారత దేశమున కేమికావలెనో వివిధ రాజకీయ పక్షములు ఏకగ్రీవముగ చెప్పవలెనని కోరుచున్నచిదని యీ ప్రముఖులు తెలుపుచెను.

REG. No. N. 45. **REG No. M. 2185**

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Pratapa Reddy at the Golconda [illegible] Bazar, Hyderabad [illegible]